జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
గురువారం 10-4-2025 పేజీలు : 8

# టీబీ రహిత గ్రామాలను తయారు చేయాలి



- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ఏప్రిల్ 30 లోపు రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్రూటిని పూర్తి
- గ్రామాలలో సమ్మర్ క్యాంప్ ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం
- ఏప్రిల్ 11న 6 సంవత్సరాల లోపు పిల్లల ఎదుగుదలను మానిటరింగ్ చేయాలి
- ఏప్రిల్ 20 లోపు నూతన రేషన్ కార్డు దరఖాస్తుల స్రూటిని పూర్తి చేయాలి

స్థానిక సంస్థల పాలన పై పంచాయతీ శాఖ సిబ్బంది, మున్సిపల్ అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్

5 లో..

# సాగు భారం



కరీంనగర్, ఏప్రిల్ 9: వ్యవసాయమే ప్రధాన జీవనధారమైన జిల్లాలో పంటలపై రోజురోజుకు సాగు భారం ఎక్కువ అవుతున్నది. యేటా పెరిగిపోతున్న పెట్రోల్, డీజిల్ ధరలతో అన్నదాతలు ?ఆందోళనకు గురవుతున్నారు. జిల్లాలో వానాకాలం పంటల సాగుకు చేలను సిద్ధం చేసే పనిలో రైతులు నిమగ్నమయ్యారు. ప్రస్తుతం వేసవి దుక్కుల పనులు జోరుగా సాగుతున్నాయి. పెట్రోల్,డిజిల్ ధరలు విపరితంగా పెరిగిపోవడంతో బక్కరైతుపై సాగు భారం మరింత పడుతోంది. కాడెద్దులు కనుమరుగై పోవడంతో ఆధునిక సాగు పద్ధతులతో పంటల సాగు చేపడుతున్నారు. గతంలో కాడెద్దులతోనే రైతులు సాగు పనులు చేసేవారు. ప్రస్తుతం అలాంటి పరిస్థితులు ఎక్కడ కనిపించడం లేదు. దీంతో అందుబాటులో ఉన్న ట్రాక్టర్ యంత్రాల సహాయంతోనే సాగు పనులు చేపడుతున్నారు. ఒక్కో గ్రామంలో ఐదు నుంచి పది ట్రాక్టర్లు కనిపిస్తున్నాయి. దీంతో ఇంధన డిమాండ్ భారీగా పెరుగుతోంది. పెట్రోల్, డీజిల్ ధరలు కొంత కాలంగా 100 రూపాయలు దాటే కనిపిస్తున్నాయి.పెరిగి పోయిన ఇంధనదరలతో పంటల సాగుచేయడం కష్టమవుతోందన్న అభిప్రాయలు వక్తమవుతున్నాయి. ఏటేటా పెట్టుబడి ఖర్చులు పెరిగిపోతున్నా.. దానికి అనుగుణంగా మద్దతు ధరలు పెరుగకపోవడంతో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు.

- జిల్లాలో మొదలైన వేసవి దుక్కులు
- రోజురోజుకు రెట్టింపు అవుతున్న యంత్ర సామగ్రి ధరలు
- పెట్టుబడి వ్యయంతో రైతుల ఆందోళన

# నిఘా పడగలో ఓసీపీ-2



- విజిలెన్స్ దృష్టి కేంద్రీకరించిన అవినీతి దందాలు
- ఏం పని చేసిందో కాదు... మనకెంత పనికొచ్చిందో చూద్దాం" అనేది అధికారుల అసలైన ధోరణి!

రామగిరి, ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి) :

సింగరేణి ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్ట్-2 (ఓసీపీ-2) గనిలో అవినీతి వేర్లు బలంగా పాతుకుపోయినట్టు తాజా పరిణామాలు సూచిస్తున్నాయి. అధికారుల నిర్లక్ష్యంతోనే కాదు, వారి స్వలాభ దృష్టితోనూ ఈ అవినీతి పెచ్చులూడుతోంది. ఇటీవలి కాలంలో పనుల కేటాయింపులు, మెటీరియల్ కొనుగోళ్ళు, లాగ్‌బుక్స్‌లో సంతకాల విషయంలో అనేక అనుమానాస్పద పరిణామాలు వెలుగు చూస్తున్నాయనీ అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి . "ఏ పని చేసిందో కాదు... మనకెంత పనికొచ్చిందో ముఖ్యమన్న" అధికారుల మాటలు ఇప్పుడు విస్తృతంగా చర్చకు దారి తీస్తున్నాయి.

మిగతా 5లో...

# నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలి

- అదనపు కలెక్టర్ డి.వేణు
- కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన

ధాన్యం కొనుగోలు వివరాలను ఎప్పటికప్పుడు ఓపిఎంఎస్ లో నమోదు చేయాలి

సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలు వేర్వేరు హమాలి, వాహనాల ఏర్పాటు

ధాన్యం కొనుగోలు పై కొనుగోలు కేంద్రాల నిర్వహాకులకు శిక్షణ అందించిన అదనపు కలెక్టర్

3 లో..



# జమ్మికుంట లో ఎన్ ఎస్ యు ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




జమ్మికుంట, ఏప్రిల్09( ప్రజాజ్యోతి ): జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్రాన్ ఆధ్వర్యంలో ఎన్ ఎస్ యు ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా దివంగత మాజీ ప్రధాని, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఎన్ ఎస్ యు ఐ జెండా ని ఇమ్రాన్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్ ఎస్ యు ఐ ఎల్లప్పుడూ నాణ్యమైన విద్య, యువత సాధికారత , సామాజిక సమానత్వం కోసం పోరాటం చేయడం లో బలంగా నిలిచిందని అన్నారు.ఆనాడు ఇందిరా గాంధీ 1971 ఏప్రిల్ 9న విద్యార్థుల హక్కుల కోసం స్థాపించిన ఎన్ఎస్ యుఐ విద్యార్థి సంఘం 55 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వారు హర్షం వ్యక్తం చేశారు... అను నిత్యం విద్యార్థుల పక్షాన, నిరుద్యోగుల పక్షాన పోరాడుతు ఉందని పేపర్ లీక్ విషయంలో, ఫీజు రియంబర్స్ మెంట్ విషయంలో, యూనివర్సిటీ సమస్యల పై, కళాశాలలు సమస్యల పై, స్కూల్ సమస్యల పై ఎల్ల వేళల పోరాడుతు ఉందని తెలిపారు...ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సాయిని రవి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పరుషరామ్ , యువజన కాంగ్రెస్ నాయకులు పర్లపల్లి నాగరాజు, శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, రాకేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్మత్ ,వెంకటేష్, సాయి చరణ్, శ్రీను పాల్గొన్నారు...

# సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుడి గాయం

**- మెరుగైన వైద్యం అందించండి**

**- సింగరేణి సిఎండీ ఎన్. బలరాం ఆదేశం**



**రామగిరి, ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి) :** సింగరేణి ఓసిపి-1 వర్క్‌షాప్‌లో విధినిర్వహణలో గాయపడిన కాంట్రాక్ట్ కార్మికుడికి వైద్యం నిరాకరించడం పట్ల సంస్థ ఛైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ (%జవీణ%) ఎన్. బలరాం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. బాధిత కార్మికుడికి తక్షణమే మెరుగైన వైద్యం అందించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఓసిపి-1 వర్క్‌షాప్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుడు ఎ. సంపత్ విధిలో భాగంగా పనిచేస్తుండగా, ప్రమాదవశాత్తు ఇనుప ముక్క కడుపులోకి దూరి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే గోదావరిఖని ఏరియా హాస్పిటల్‌కు తరలించగా, అక్కడి వైద్య సదుపాయాలు సరిపడవని అధికారులు పేర్కొన్నారు. ఆసుపత్రిలో అవసరమైన పరికరాలు లేవని, రిఫరల్ ఇవ్వలేమని, అంబులెన్స్ సౌకర్యం కూడా కల్పించలేమని అధికారులు గాయపడిన సంపత్ పై పట్టింపు కనబరచలేదని సీఐటీయూ కాంట్రాక్టు కార్మిక సంఘం సంఘం ఆరోపించింది. ఈ పరిస్థితుల్లో కాంట్రాక్టర్ స్వయంగా ప్రైవేట్ అంబులెన్స్ ఏర్పాటు చేసి, కరీంనగర్‌లోని ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించి సొంత ఖర్చులతో శస్త్రచికిత్స చేయించాల్సి వచ్చింది.

**కాంట్రాక్టు కార్మికుల ప్రాణాలకు విలువ లేదా :**

**- ఎస్సీకేఎస్ సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.మధు**

ఈ ఘటనపై సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం (%ాజఖూ-జ%ఖ%) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. మధు తీవ్రంగా స్పందించారు. మంగళవారం రాత్రి కనీస వేతనాల బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్, ఎమ్మెల్సీ కోదండరాం సమక్షంలో ఈ విషయాన్ని సింగరేణి సిఎండీ దృష్టికి తీసుకెళ్లారు. సిఎండీ ఎన్. బలరాం తక్షణమే ఆర్జీ-3 జీఎంతో ఫోన్‌లో మాట్లాడి కార్మికుడికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.

**"కాంట్రాక్ట్ - పర్మినెంట్ తేడా తగదు" :**

బాధితుడి బాధ్యతను కాంట్రాక్టర్‌పై నెట్టేయడం సరికాదని, కాంట్రాక్టు కార్మికుడైనా, పర్మినెంట్ కార్మికుడైనా విధినిర్వహణలో గాయపడితే పూర్తి బాధ్యత యాజమాన్యంపైనే ఉంటుందని బి. మధు స్పష్టం చేశారు. "కొన్ని ప్రాంతాల్లో అధికారులు టెక్నికల్ కారణాల్ని చూపుతూ బాధ్యతల నుంచి తప్పించుకుంటున్నారు, ఇది పూర్తిగా అన్యాయమని" అన్నారు. విషయం తెలిసిన వెంటనే స్పందించి, సంబంధిత అధికారులను ఆదేశించి బాధితుడికి సహాయం చేసినందుకు సిఎండీ ఎన్. బలరాం నాయక్‌కు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం తరపున ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని బి. మధు కోరారు.

# టీడీపీ క్రియాశీల సభ్యత్వం అంటే ఓ గౌరవం

**-జిల్లా మాజీ అధ్యక్షుడు అక్కపాక తిరుపతి**

**-కార్యకర్తలకు క్రియాశీల సభ్యత్వ కార్డుల అందజేత**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) ఏప్రిల్ 9:** పేద ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వం అంటే ఓ గౌరవమని తెదేపా పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షుడు అక్కపాక తిరుపతి అన్నారు.తెదేపా క్రియాశీల సభ్యత్వం నమోదు చేసుకున్న కార్యకర్తలకు జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం మాజీ జిల్లా అధ్యక్షుడు అక్కపాక తిరుపతి కార్యకర్తలకు క్రియాశీల సభ్యత్వ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా అక్కపాక తిరుపతి మాట్లాడుతూ తెదేపా కార్యకర్తల సంక్షేమానికి ఎల్లప్పుడూ ప్రాధాన్యతనిస్తుందని స్పష్టం చేశారు.పార్టీలో కేవలం రూ.100 చెల్లించి సభ్యత్వం పొందిన ప్రతి కార్యకర్తకు రూ.5 లక్షల బీమా సౌకర్యం లభిస్తుందని ఆయన ప్రకటించారు.పెద్ద సంఖ్యలో కార్యకర్తలు క్రియాశీల సభ్యత్వం తీసుకోవడం పట్ల సంతోషంగా ఉందన్నారు.తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో తెదేపా విజయం సాధించడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు.పేద ప్రజల పక్షాన నిలబడి పోరాడేది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు. కార్యకర్తలు మరింత ఉత్సాహంగా పనిచేసి పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కోల కిషన్ రావు,కొప్పుల మురళి,పెరిక శ్రీనివాస్,విక్రమ్,పెరిక సుధాకర్,కోరవు సది,కుక్క శంకర్,కుక్క జ్యోతి, బొంకూరి శ్రీధర్,అస్లాం తదితరులు పాల్గొన్నారు.

# రేవెల్లిలో జై సంవిధాన్ పాదయాత్ర

**చొప్పదండి ,ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి):** మండలంలోని రేవెల్లి గ్రామంలో "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ " పాదయాత్ర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్నప్పటికీ, ఇప్పుడు రాజ్యాంగంపై బిజెపి నాయకులు చేస్తున్న దాడిని ఖండిస్తూ అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు పాదయాత్ర నిర్వహిస్తున్నరన్నారు. రాబోవు రోజుల్లో బిజెపి పార్టీని గద్దె దించాలని లేకుంటే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఏప్రిల్ 23 లోపు గురుకుల జూనియర్ కళాశాలలో ప్రవేశం పరీక్ష కొరకు దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) , ఏప్రిల్- 09:** ఏప్రిల్ 23 లోపు గురుకుల జూనియర్ కళాశాలలో ప్రవేశ పరీక్ష కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణలోని 35 గురుకుల జూనియర్ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఇంగ్లీష్ మీడియం ప్రవేశాల కొరకు తెలంగాణ రాష్ట్ర గురుకుల విద్యాలయ సంస్థ టి.జి.ఆర్.జె.సి సిఈటి 2025 నోటిఫికేషన్ విడుదల చేసిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 15 బాలుర, 20 బాలికల గురుకుల జూనియర్ కళాశాలలో ఈ ఏడాది పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు దరఖాస్తు తీసుకోవడానికి అర్హులని, ఏప్రిల్ 23 లోపు ప్రవేశ పరీక్ష కోసం దరఖాస్తు చేసుకోవాలని, మే 10న ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు ఎంపీసీ బైపిసి ఎమ్మెల్సీ గ్రూపులో కౌన్సిలింగ్ ద్వారా ప్రవేశాలు పొందుతారని, ప్రవేశ పరీక్షల్లో మెరిట్ రిజర్వేషన్ ఆధారంగా సీట్లు కేటాయిస్తారని, 1496 ఎంపీసీ, 1440 బైపిసి, 60 ఎంఈసి సీట్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఆదిలాబాద్ వరంగల్ ఖమ్మం, కరీంనగర్ నిజామాబాద్ నల్గొండ మహబూబ్నగర్ హైదరాబాద్ రంగారెడ్డి సంగారెడ్డి సిద్దిపేట మెదక్ జిల్లా కేంద్రాల్లో పరీక్ష నిర్వహిస్తారని , ఇతర వివరాలు కోసం 040 24734899 ఫోన్ నెంబర్ ను సంప్రదించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# తేనెటీగల, పుట్టగొడుగుల పెంపకంపై రైతులకు శిక్షణ

**జమ్మికుంట,ఏప్రిల్09( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోతుకులగూడెం లోతేనెటీగల, పుట్టగొడుగులపెంపకంపై రైతులకు ఎస్సార్ యూనివర్సిటీ వ్యవసాయ కళాశాల, స్థానిక కెవికె ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమము నిర్వహించారు. సందర్భంగా ఎస్ఆర్యూనివర్సిటీ అధ్యాపకులు, కె వి కె శాస్త్రవేత్తలు జి శ్రీకర్ రెడ్డి, డాక్టర్ డబ్ల్యూ సింగ్, డాక్టర్ గిరీష ,విష్ణువర్ధన్ ,అశోక్ మాట్లాడుతూ... రైతులకు అదనపు ఆదాయము వైపుగా నడిపించే విధంగా ఈ శిక్షణ కార్యక్రమము నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ పెంపకంలో పెట్టుబడి ఆదాయము గురించి వివరించారు. కేవలము 2500 పెట్టుబడితో రెండు నెలల్లో ఐదు వేల లాభము ,ఒక సంవత్సరంలో 25వేల లాభము పొందవచ్చని వివరించారు. శాస్త్రవేత్తలు రైతులతో ముఖాముఖి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ యూనివర్సిటీ విద్యార్థులు ఎం మల్లేశ్వరి, డి సాద్విత, కె నిషా, డి శృతి, కె వందన, కె అభినయ, సిహెచ్ వర్షిత, సిహెచ్ కీర్తన తదితరులు పాల్గొన్నారు...



# నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలి

-అదనపు కలెక్టర్ డి.వేణు

-కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన

ధాన్యం కొనుగోలు వివరాలను ఎప్పటికప్పుడు ఓపిఎంఎస్ లో నమోదు చేయాలి

సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలు వేర్వేరు హమాలి, వాహనాల ఏర్పాటు

ధాన్యం కొనుగోలు పై కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు శిక్షణ అందించిన అదనపు కలెక్టర్




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ -09:** యాసంగి మార్కెటింగ్ సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డి.వేణు ధాన్యం కొనుగోలు పై కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వచ్చే ధాన్యం అంచనా ప్రకారం అవసరమైన వెయింగ్ యంత్రాలు,తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్, టార్పాలిన్, గన్ని సంచులు మొదలైన మౌలిక వసతులు ఉండేలా చూడాలని అన్నారు.వేయింగ్ యంత్రాలను తేమ యంత్రాల పని తీరు చెక్ చేసి సర్టిపై చేయాలని అన్నారు. త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, లైట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. వేసవి దృష్ట్యా త్రాగునీటి సరఫరా ప్రత్యేక దృష్టి సారించాలని, చల్లని త్రాగు నీరు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, అవసరమైన మేర ఓఆర్ఎస్ ప్యాకెట్లు పెట్టుకోవాలని అన్నారు. వడదెబ్బ తగిలితే వారికి ప్రాథమిక చికిత్స అందించే ఏర్పాటు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన టెంట్ల ను ఏర్పాటు చేయాలని అన్నారు. నిర్దేశిత నాణ్యత ప్రమాణాలకు లోబడి కొనుగోళ్ళు నిర్వహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం సరఫరా చేయాలని, ఎట్టి పరిస్థితులలో కేటాయించని రైస్ మిల్లులకు ధాన్యం సరఫరా చేయరాదని అలా చేసిన యెడల వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటి కప్పుడు ఆన్ లైన్ ఓపిఎంఎస్ లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఓపిఎంఎస్ ట్యాబ్ లను చెక్ చేసుకొని ఉంచుకోవాలని అన్నారు.నాణ్యత ప్రమాణాలను పరిశీలించిన తర్వాత నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని అన్నారు. సన్న రకం ధాన్యం బస్తాల ను ఎర్ర రంగు దారంతో, దొడ్డు రకం దాన్యం బస్తాలను పచ్చ రంగు దారంతో కొట్టాలని, సన్న రకం దాన్యం సంచలపై ఎరుపు రంగుతో ముద్రలు వేయాలని కలెక్టర్ తెలిపారు.సన్న రకం దాన్యం దొడ్డు రకం దాన్యం కొనుగోలుకు వేర్వేరు హమావెల్లి బ్యాచ్ లను, వెయింగ్ కాంటాలను ఏర్పాటు చేసుకోవాలని, ధాన్యం రవాణా చేసేటప్పుడు కూడా సన్న రకం దొడ్డు రకం వేర్వేరు లారీలో పంపాలని అన్నారు. సన్న రకం ధాన్యం కొనుగోలులో ఏమైనా తేడాలు ఉంటే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి సెంటర్ ఇన్చార్జిలపై కఠిన చర్యలు తీసుకోబడతాయని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 11న నిర్వహించు శ్రీ మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకలలో పాల్గొని విజయవంతం చేయాలి

-జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జె.రంగా రెడ్డి

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ - 09:** ఏప్రిల్ 11న నిర్వహించు శ్రీ మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకలలో ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జె.రంగా రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో ఏప్రిల్ 11న ఉదయం 10-30 గంటలకు సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించు శ్రీ మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలలో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, వివిధ సంఘాల నాయకులు, ప్రతినిధులు, ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# గ్రామ గ్రామాన బిజెపి జెండా ఎగరవేయాలి

-బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కన్నె కృష్ణ



**జమ్మికుంట, ఏప్రిల్09( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట బీజేపీ పార్టీ కార్యాలయంలో పట్టణ బిజెపి అధ్యక్షుడు కోలకాని రాజు ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కన్నె కృష్ణ హాజరై మాట్లాడుతూ బిజెపి పార్టీ స్థాపించి 45 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ప్రతి బూత్ స్థాయిలో బూత్ అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు బిజెపి జెండా ఎగురవేసి, బిజెపి జెండాలతో వాడ వాడాలో ర్యాలీ నిర్వహించాలని, బిజెపి పార్టీ ఈ నలభై ఐదు సంవత్సరాల కాలంలో పార్టీ దేశానికి చేసిన సేవలను, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడేది కేవలం బిజెపి పార్టీ మాత్రమే అని, అంబేద్కర్ కాంగ్రెస్ పాలనలో ఎన్నికల్లో పోటీ చేస్తే కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిని రంగంలోకి దింపి అంబేద్కర్ పార్లమెంటు లో అడుగు పెట్టకుండా అడ్డుకుందని, కాంగ్రెస్ అరవై సంవత్సరాల పాలనలో కనీసం అంబేద్కర్ కి భారత రత్న అవార్డు కూడా ఇవ్వలేదని ఇప్పుడు అంబేద్కర్ ఫోటో పట్టుకొని రాజకీయం చేస్తుందని ఇది ప్రజలు గమనించాలని తెలిపారు.. త్రిపుల్ తలాక్ తొలగించి ముస్లిం మహిళలకు అండగా నిలిచిందని, నరేంద్ర మోడీ పండిత్ దీన్ ధయాల్ ఉపాద్యాయ సిద్ధాంతాన్ని నమ్మి అటల్ బిహారీ వాజపేయి, అద్వానీ ఇద్దరు కలిసి బిజెపి పార్టీ ని 1980 ఏప్రిల్ 6 తేదీన స్థాపించబడిందని దానిని నరేంద్ర మోడీ అమలు చేస్తున్నారని అన్నారు..ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్, రాజేష్ ఠాకూర్, కొరె రవిందర్, మోతె స్వామి, కైలాసకోటి గణేష్, బచ్చు శివన్న, కొమ్ము అశోక్, రాచపల్లి ప్రశాంత్, వేముల జగన్, శ్రీవర్ధి ప్రవీణ్, అఖిల్, ఇటుకాల స్వరూప, నిరుపరాణి, కేస స్వరూప, కనుమల్ల లక్ష్మి, భాగ్య, రాకేష్ ఠాకూర్, బూరుగుపల్లి రాము, యాంసాని సమ్మయ్య, ఎర్ర వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు..

# ఆంజనేయ దీక్ష స్వాములు ఇరుముడితో కొండగట్టుకు బయలుదేరి వెళ్లారు..



**ముత్తారం ఏప్రిల్ ,09 (ప్రజా జ్యోతి )** మండల కేంద్రంలోని హనుమాన్ దీక్ష స్వాములు భక్తిశ్రద్ధలతో 41 రోజులు మండల దీక్ష తీసుకున్న స్వాములు మరియు అర్ధ మండల, 21 రోజులు దీక్ష చేపట్టిన స్వాములు మాల ధారణ వేసుకుని ఉదయం నాలుగు గంటలకు తల స్నానాలు ఆచరించి మధ్యాహ్నం ఒక పూట భోజనం చేసి కఠినమైన దీక్షతో సాయంత్రం పూజతో మూడు పూటలా భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి కఠోరమైన దీక్ష తీసుకొని కోరిన కోరికలు నెరవేర్చాలని అంజన్న దేవున్ని కోరుకుంటూ పూజలు నిర్వహిస్తారు. మేము ఇప్పటివరకు 10 15 సంవత్సరాల నుండి మాలాధారణ చేసుకుంటున్నాము అంజన్న స్వామి మాపై కరుణ చూపి మా కోర్కెలను నెరవేర్చుతున్నడనీ స్వాములు అంటున్నారు. బుధవారం రోజు ఇరుముడి ఎత్తుకొని కుటుంబ సభ్యులతో కలిసి నగర సంకీర్తనలతో భక్తి పాటలతో ఊరేగింపుగా తిరిగి మాల విరమణ ఈనెల 12 వ తారీకు రోజు హనుమాన్ జయంతి సందర్భంగా కొండగట్టుకు చేరుకొని మాలవిరమణ చేస్తామని తెలిపారు. బుధవారం రోజు ఇరుముడి కట్టుకొని బయలుదేరిన స్వాములు, శనివారం రోజున కొండగట్టు దేవాలయానికి చేరుకొని మాల విరమణ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు అమ్ము లక్ష్మణ్ తిరునాహరి రాజు, కాసు తిరుపతి, పింగిలి సుధాకర్ రెడ్డి, పింగిలి దేవేందర్ రెడ్డి, ఎనగందుల సమ్మయ్య, సదానందం, ఉమామహేశ్వర బాలసాని శ్రీకాంత్, హనుమాన్ స్వాములు పాల్గొన్నారు.

# పూలే జయంతి ఉత్సవాల ఏర్పాట్లలో నిర్లక్ష్యం చేయడం సరికాదు

బీసీ సంఘాల నాయకులు

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 09, (ప్రజాజ్యోతి)**



మహనీయులలో ఒకరైన మహాత్మా జ్యోతిబాపూలే జయంతి ఈనెల 11వ తేదీ శుక్రవారం రోజున జయంతి సందర్భంగా జిల్లా బీసీ వెల్ఫేర్ శాఖ ఇప్పటివరకు ఏర్పాట్లు చేయంలేకపోవడం బాధాకరమని బీసీ సంఘం నాయకులు అన్నారు. ప్రతి ఏట నిర్వహించే మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా ఈసారి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ కిరణ్మయికు బీసీ సంఘాల నాయకులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా బీసీ సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అధికారికంగా నిర్వహించే జయంతి ఉత్సవాలకు అధికారులు జ్యోతిబాపూలే జయంతి నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహిస్తూ బీసీ సంఘాలు కుల సంఘాల నాయకులపై చిన్నచూపు చూస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ ను కోరారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందిస్తూ మహాత్మా జ్యోతిబాపూలే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని వారం ముందు సమాచారం బిసి సంఘాలకు కుల సంఘాల నాయకులు సమాచారం ఇవ్వాలని బీసీ సంఘాల పక్షాన కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస చారి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం లింగమూర్తి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కేసుపెద్ది శ్రీదర్ రాజు, చిగుర్ల శ్రీనివాస్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గరిగె కోటేశ్వర్, బీసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్ బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ కుట్రలను తిప్పి కొడదాం

**రాజ్యాంగ సవరణ ప్రయత్నాల వల్ల రిజర్వేషన్లకు ముప్పు..**

**అభివృద్ధి, సంక్షేమాన్ని మరిచి కుల, మతాల మధ్య చిచ్చు పెట్టడమే బిజెపి ఎజెండా..**

**పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ. చింతకుంట విజయరమణ రావు**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజాజ్యోతి), ఏప్రిల్ 9:** జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అనే నినాదంతో రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు ఎలిగేడు మండలం ర్యాకల్ దేవుపల్లి గ్రామం నుండి రాములపల్లె గ్రామం వరకు బుధవారం సాయంత్రం కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే విజయరమణ రావు పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..బిజెపి కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ పేరిట చేస్తున్న ప్రయత్నాలు రిజర్వేషన్లకు ముప్పు తీసుకురావడమే లక్ష్యంగా కనిపిస్తున్నాయని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతో శ్రమకూర్చి రచించిన రాజ్యాంగం వల్లనే ఇప్పటికీ బడుగు బలహీన వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. పెద్ద పెద్ద కుబేరుల కాసేందుకే రాజ్యాంగ సవరణకు కేంద్రం ప్రయత్నిస్తోందన్నారు. వీటిని తిప్పి కొట్టే బాధ్యత ప్రతి ఒక్క పౌరునిపై ఉందని పిలుపునిచ్చారు. ఇందుకోసం ఏఐసీసీ అగ్రనేత చేపట్టిన రాజ్యాంగ పరిరక్షణ యాత్రకు ప్రజలు, ముఖ్యంగా అనగారిన వర్గాలు మద్దతు ఇవ్వాలని కోరారు. కుబేరుల నుండి నల్లధనం వెలికి తీస్తామని హామీ ఇచ్చి బిజెపి మాట నిలుపుకోలేదని, వారికి నల్లధనాన్ని వైట్ మనీ గా చేసుకునే ఛాన్స్ ఇచ్చారని చెప్పారు. అలాగే జన్ దన్ బ్యాంకు ఖాతాలల్లో డబ్బులు జమ చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి నయా పైసా వేయలేదని పేర్కొన్నారు. కులాలు, మతాల మధ్య విభేదాలు సృష్టించి పబ్బం గడుపుకోవడమే బిజెపి విధానమని చెప్పారు. కోట్లల్లో ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన ప్రధాని నరేంద్ర మోడీ ఈ దిశగా కనీసం ఆలోచనలు కూడా చేయడం లేదని అన్నారు. గతంలో కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చి ఎంతోమంది పేదల కడుపులు నింపుతున్నదని అన్నారు. రాష్ట్రంలో నిధుల కొరత ఉన్నప్పటికీ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డి గారికే దక్కుతుందన్నారు. స్వతంత్రం వచ్చినప్పటి నుండి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా పేరుగాంచిన భారతదేశంలో రాజ్యాంగాన్ని మార్చేందుకు కేంద్రం కుట్రలు



పన్నుతోందని విమర్శించారు. కేంద్రం కుట్రలను ప్రజలకు వివరించి చెప్పేందుకు వారిని చైతన్యవంతులుగా చేసేందుకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ గ్రామ గ్రామాన పాదయాత్ర చేపట్టాలని నిర్దేశించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, సింగల్ విండో చైర్మన్లు డైరక్టర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు , కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఎలిగేడు మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## లంబాడిపల్లెలో ఆకట్టుకున్న చిరుతల రామాయణం నాటక ప్రదర్శన

**– మూడు రోజులపాటు కళాకారుల ఆట,పాట,మాట..**

**- శ్రీ రాములవారి పట్టాభిషేకం, సీత స్వయంవరం,రావణ వేద సన్నివేశంలో అద్భుత ప్రదర్శన**



**చిగురుమామిడి ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లంబాడిపల్లె గ్రామంలో శ్రీరామ నవమిని పండుగను పురస్కరించుకొని మూడు రోజులపాటు ప్రదర్శించిన చిరుతల రామాయణం నాటక సన్నివేశం మండల ప్రజలను ఎంతగానో ఆకట్టుకునే ఆలోచింపజేసింది. మూడు రోజులపాటు జరిగిన చిరుతల రామాయణంలో సీతా స్వయంవరం,రావణ వృధ, శ్రీరాముల వారి పట్టాభిషేకం తదితర కార్యక్రమాలను చుట్టుపక్కల గ్రామాల ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. శ్రీరాముడి వేషధారణలో చందబోయిన సంపత్ యాదవ్, దశరథుడి వేషధారణలో చందబోయిన మల్లయ్య, లక్ష్మణుడి వేషధారణలో చందబోయిన శ్రీనివాస్, తదితరులు తమ వేషధారణతో ఆకట్టుకున్నారు. దశాబ్దాల కాలంగా కళను నమ్ముకొని జీవిస్తున్న కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని కళాకారులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ సందర్భంగా పలువురు హాజరై ప్రాచీన కళలను సంస్కృతి సంప్రదాయాలను కాపాడవలసిన బాధ్యత ప్రజలందరిపై ఉందని తెలిపారు. నిత్యం ఫోన్లతో కుస్తీ పడుతున్న నేటి సమాజానికి చిరుతల రామాయణం లాంటి నాటక ప్రదర్శన ఎంతో మేలుకోల్పుందని వివరించారు. రామాయణం మహాభారతం మానవ జీవనంలో భాగం అని ఇలాంటి కళలు చరిత్ర భవిష్యత్తు తరాలకు తెలియజేసే విధంగా ఇలాంటి నాటకాలకు సహకరిస్తున్న గ్రామ పెద్దలకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. చిరుతల రామాయణం నాటక



ప్రదర్శనకు సహకరించిన గ్రామస్తులకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నక్క నాగరాజు, పింగిలి అభిలాష్ రెడ్డి, కాటం సంపత్ రెడ్డి, సామంతుల రమేష్,గోనెల తిరుపతి, మోరపల్లి సంపత్ రెడ్డి, కాటం హనుమంత రెడ్డి, కయ్యం రవీందర్,జీల రేవంత్, బందారుపల్లి వెంకటేశం,నక్క ఓదెలు యాదవ్,అశోక్,హన్మద్ల కనకా రెడ్డి, జంగా రమణారెడ్డి, నల్లల మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొని తమ తమ పాత్రల్లో జీవించారు.

## ఎండాకాలంలో నీటి సమస్యను పరిష్కారంపై సమీక్ష.

**జమ్మికుంట, ఏప్రిల్09( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులలో మిషన్ భగీరథ నీటి సమస్య ఉండకుండ చూడాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మిషన్ భగీరథ అధికారులు డి ఈ బాలరాజు, ఎ ఈ ఈ భార్గవ్ ప్రసాద్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా



కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో మిషన్ భగీరథ నీటి సమస్య తలెత్తకుండా చూడాలని, ఎండ కాలంలో నీటి అవసరం అధికంగా ఉన్నందున నీటి విడుదల పెంచాలని కమిషనర్ కోరారు. వార్డులలో నీటి సమస్య తలెత్తకుండా చూడాలని, వార్డులలో ఉన్న నీటి సమస్యలపై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో డిఈ బాలరాజు సానుకూలంగా, నీటి సమస్యపై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రాజిరెడ్డి , ఏ ఈ నరేష్ తదితరులు పాల్గొన్నారు..

## జమ్మికుంట మున్సిపాలిటీ ఉద్యోగుపై ఫిర్యాదు

**విచారణ చేపట్టిన ఆర్డీ.ఏం.ఏ.**

**జమ్మికుంట, ఏప్రిల్09( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మున్సిపాలిటీ పిట్టర్ గా విధులు నిర్వహిస్తున్న సంపత్ రావు పై ఫేక్ సర్టిఫికెట్ తో ఉద్యోగం చేస్తున్నట్లుగా పబ్బు శ్రీనివాస్ చేసిన ఫిర్యాదు మేరకు ఆర్డీ.ఏం.ఏ. షాహిద్ మసూద్ మున్సిపల్ కార్యాలయం లో విచారణ చేపట్టారు. సంపత్ రావు



జాబ్ కోసం %xox% సర్టిఫికెట్ పరిశీలన చేశారు. ఆర్డీ.ఏం. ఏ పూర్తి నివేదకను సి.డి.ఏం. ఏ. అధికారికి హైదరాబాద్ లో అందజేయనునట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ మొహమ్మద్ ఆయాజ్, జె రాజి రెడ్డి మేనేజర్ , గుర్రపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .

## బాల్యమిత్రుని పిల్లలకోసం ఆర్థిక సహాయం

**కుటుంబ సభ్యు7 నగదు18,500 అందజేత**

**జమ్మికుంట,ఏప్రిల్09( ప్రజాజ్యోతి):** జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన కల్లెపల్లి మురళి కుటుంబ సభ్యులకు బాల్యమిత్రులు 18,500 నగదు అందించి వారి స్నేహ బంధాన్ని చాటుకున్నారు.. కల్లెపల్లి మురళి తో పాటు భార్య కూడా గతంలోనే మృతిచెందగా వారి ఇద్దరు అబ్బాయిలు అనాథలై విద్యాభ్యాసం, కుటుంబ పోషణ ఇబ్బందికరంగా ఉండడంతో విషయం తెలుసుకున్న బాల్య మిత్రులు స్నేహ బంధం కోసం ఆర్థికంగా అండగా నిలిచారు. చిన్ననాటి మిత్రుడు పిల్లలకు తామంతా అండగా ఉన్నామని కష్ట కాలంలో ఆదుకుంటామని హామీ ఇవ్వడంతో పాటు ఆ పిల్లలకు మార్గదర్శకం చూపే విధంగా ఆలోచనలు చేస్తూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు...

## పేదలకు సన్న బియ్యం పంపిణీ చరిత్రాత్మకం

**-ఏఎంసీ చైర్మెన్ చిలుముల లావణ్య లక్ష్మణ్**

**ధర్మపురి (ఏప్రిల్ 08)ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమంలో భాగంగా ధర్మపురి మండలంలోని దొంతపూర్,మగ్గిడి గ్రామంలో రేషన్ డీలర్ దుకాణాలల్లో ఏఎంసీ చైర్మెన్ చిలుముల లావణ్య లక్ష్మణ్ , వైస్ చైర్మన్ సంగ నరసింహులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కుంట సుధాకర్ తో కలిసి గ్రామ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్నబియ్యం పంపిణీ ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో పేదలకు సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం పేదలకు ఉచిత సన్న బియ్యం పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని ఇట్టి సన్న బియ్యం పంపిణీకి కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పౌరసరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి స్థానిక ఎమ్మెల్యే – ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమలో గ్రామ అధ్యక్షులు రాజేందర్ యాదవ్, సర్ద సాయికిరణ్, సత్యనారాయణ గౌడ్, తిరుపతి గౌడ్, రాజన్న, ప్రతాప్, సత్తయ్య, నరేష్, మక్బూల్, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# టీబీ రహిత గ్రామాలను తయారు చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష-ఏప్రిల్ 30 లోపు రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్క్రూటిని పూర్తి**

**గ్రామాలలో సమ్మర్ క్యాంప్ ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం-ఏప్రిల్ 11న 6 సంవత్సరాల లోపు పిల్లల ఎదుగుదలను మానిటరింగ్ చేయాలి-ఏప్రిల్ 20 లోపు నూతన రేషన్ కార్డు దరఖాస్తుల స్క్రూటిని పూర్తి చేయాలి**

**స్థానిక సంస్థల పాలన పై పంచాయతీ శాఖ సిబ్బంది, మున్సిపల్ అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), ఏప్రిల్ – 09:** మన జిల్లాలోని అన్ని గ్రామాలను టీబీ రహిత గ్రామాలుగా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం స్థానిక సంస్థల పాలన పై పంచాయతీ శాఖ సిబ్బంది, మున్సిపల్ అధికారులతో సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు.త్రాగు నీటి సరఫరా, సమ్మర్ క్యాంప్ నిర్వహణ, ఉపాధి హామీ పనులు, గ్రామాలలో, పట్టణాలలో పారిశుధ్యం, టీబీ నివారణ చర్యలు, నూతన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల,వంటి వివిధ అంశాలపై కలెక్టర్ అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఏప్రిల్ 11న జిల్లాలోని ప్రతి గ్రామం, పట్టణాలలోని ప్రతి వార్డులో 0 నుంచి 6 సంవత్సరాల వయస్సు గల పిల్లల ఎదుగుదల మానిటరింగ్ చేయాలని, పంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారులు పిల్లల వివరాలను గుర్తించి ప్రతి శుక్రవారం అందరూ అంగన్వాడీ కేంద్రం వచ్చేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.ప్రతి పిల్లవాడు ఎదుగుదల వివరాలను పక్కగా నమోదు చేయాలని అన్నారు. ఎత్తు, బరువు తక్కువ ఉన్న పిల్లలను గుర్తించి అంగన్వాడీ కేంద్రాల ద్వారా బాలామృతం ప్లస్, ఇతర పోషక ఆహారం అందించాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో ఉన్న వెయింగ్ యంత్రాలు సరిగ్గా ఉన్నాయా లేవో చెక్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.రాజీవ్ యువ వికాసం పథకం క్రింద ఏప్రిల్ 14 వరకు దరఖాస్తులు ఆన్ లైన్ లేదా ఆఫ్ లైన్ లో సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఆన్ లైన్ దరఖాస్తులను కూడా ఫిజికల్ దరఖాస్తులు సమర్పించాలని, దీని పై గ్రామాలలో టాం టాం ద్వారా ప్రచారం కల్పించాలని అన్నారు.ఏప్రిల్ 30 లోపు రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్క్రూటిని పూర్తి చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. యువత ఏర్పాటు చేసే వ్యాపార యూనిట్ల ఆమోదయోగ్యంగా ఉండాలని, అందరు ఒకే రకమైన యూనిట్లు ఏర్పాటు చేయకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు సమ్మర్ క్యాంప్ ఏర్పాటు ప్రణాళిక తయారు చేస్తున్నామని అన్నారు. గ్రామాలలో పిల్లలతో ప్రతి రోజూ ఎంగేజ్ చేసేందుకు ఆసక్తి ఉన్న డిగ్రీ విద్యార్థులు వాలంటీర్లు గా పని చేసేందుకు ఆసక్తిగా ఉంటే సదరు వివరాలు ఏప్రిల్ 20 వరకు వివరాలు అందించాలని కలెక్టర్ తెలిపారు. పైలెట్ గ్రామాలలో మంజూరు చేసిన 1940 ఇందిరమ్మ ఇండ్ల త్వరగా గ్రౌండ్ అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. బేస్మెంట్ వరకు ఇంటి నిర్మాణ పనులు పూర్తి చేస్తే మొదటి విడత లక్ష రూపాయలు ప్రభుత్వం విడుదల చేస్తుందని అన్నారు. ఉపాధి హామీ పథకం క్రింద కూలీలు సంఖ్య , సరాసరి కూలీ పెరిగేలా పంచాయతీ కార్యదర్శుల చూడాలని అన్నారు. 32 వేల నూతన రేషన్ దరఖాస్తుల స్క్రూటినీ కోసం 340 పైగా లాగిన్ ఇచ్చామని, ఏప్రిల్ 20 లోపు పంచాయతీ కార్యదర్శుల, మున్సిపల్ అధికారులు వీటి స్క్రూటినీ పూర్తి చేయాలని అన్నారు.సమ్మర్ సీజన్ లో త్రాగు నీరు సరఫరా ఈ సంవత్సరం ఎటువంటి ఇబ్బందులు జరగకుండా ఉండాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా చిన్న సమస్య వచ్చిన వెంటనే తమ దృష్టికి తీసుకుని రావాలని అన్నారు. ప్రతి వారం మండల స్థాయిలో కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించి త్రాగు నీటి సరఫరా పర్యవేక్షించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా మీ గ్రామం, మున్సిపల్ వార్డు పరిధిలో ఉన్న సెమీ ఆర్ఫన్, అనాథ పిల్లల జాబితా మే 10 లోపు అందిస్తే వారిని గురుకుల పాఠశాలలో జాయిన్ చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కంటి చూపు సమస్య, వినికిడి సమస్య ఎవరికైనా ఉంటే తమ దృష్టికి తీసుకుని రావాలని, అవసరమైన పరికరాలు లేదా శస్త్ర చికిత్స నిర్వహణ చర్యలు తీసుకుంటామని అన్నారు.గ్రామాలలో టీబీ నివారణ కోసం పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. టీబీ నిక్షయ యాత్ర ద్వారా గ్రామాలలో టీబీ లక్షణాలు గల వ్యక్తులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని, మన గ్రామాలను టీబీ రహిత గ్రామాలుగా తయారు చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నరేందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిఘా పడగలో ఓసీపీ-2

**- విజిలెన్స్ దృష్టి కేంద్రీకరించిన అవినీతి దందాలు**

**- ఏం పని చేసిందో కాదు... మనకెంత పనికొచ్చిందో చూద్దాం" అనేది అధికారుల అసలైన ధోరణి!**






**రామగిరి, ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి) :** సింగరేణి ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్ట్%-%2 (ఓసీపీ%-%2) గనిలో అవినీతి వేర్లు బలంగా పాతుకుపోయినట్టు తాజా పరిణామాలు సూచిస్తున్నాయి. అధికారుల నిర్లక్ష్యంతోనే కాదు, వారి స్వలాభ దృష్టితోనూ ఈ అవినీతి పెచ్చులూడుతోంది. ఇటీవలి కాలంలో పనుల కేటాయింపులు, మెటీరియల్ కొనుగోళ్ళు, లాగ్‌బుక్స్‌లో సంతకాల విషయంలో అనేక అనుమానాస్పద పరిణామాలు వెలుగు చూస్తున్నాయనీ అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి . "ఏ పని చేసిందో కాదు... మనకెంత పనికొచ్చిందో ముఖ్యమన్న" అధికారుల మాటలు ఇప్పుడు విస్తృతంగా చర్చకు దారి తీస్తున్నాయి. ఈ నేపథ్యంలో విజిలెన్స్ శాఖ తన నిఘా చర్యలను గణనీయంగా ముమ్మరంగా మార్చిందా అంటే అవుననే సంకేతాలు వెలువెత్తుతున్నాయి. అధికారులు సంతకాలపై చూపుతున్న 'విశేష శ్రద్ధ' ఇప్పుడు వారినే చిక్కుల్లోకి నెట్టే ప్రమాదం పొంచివుంది. ఈ అవినీతి వ్యవహారం ఓసీపీ%-%2లో ప్రధాన చర్చగా మారిన నేపథ్యంలో మరిన్ని వివరాలు, లోతైన విశ్లేషణతో ప్రత్యేక కథనం మీ అభిమాన దినపత్రిక లిప్రజాజ్యోతిలిలో త్వరలో...

# బాల్యమిత్రుని పిల్లలకోసం ఆర్థిక సహాయం

**కుటుంబ సభ్యుల నగదు18,500 అందజేత**



**జమ్మికుంట,ఏప్రిల్09( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన కల్లెపల్లి మురళి కుటుంబ సభ్యులకు బాల్యమిత్రులు 18,500 నగదు అందించి వారి స్నేహ బంధాన్ని చాటుకున్నారు.. కల్లెపల్లి మురళి తో పాటు భార్య కూడా గతంలోనే మృతిచెందగా వారి ఇద్దరు అబ్బాయిలు అనాథలై విద్యాభ్యాసం, కుటుంబ పోషణ ఇబ్బందికరంగా ఉండడంతో విషయం తెలుసుకున్న బాల్య మిత్రులు స్నేహ బంధం కోసం ఆర్థికంగా అండగా నిలిచారు. చిన్ననాటి మిత్రుడు పిల్లలకు తామంతా అండగా ఉన్నామని కష్ట కాలంలో ఆదుకుంటామని హామీ ఇవ్వడంతో పాటు ఆ పిల్లలకు మార్గదర్శకం చూపే విధంగా ఆలోచనలు చేస్తూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర
# చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

**ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**



**కోనరావుపేట: ఏప్రిల్ 9(ప్రజా జ్యోతి):** కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని, రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం కోనరావుపేట మండల కేంద్రంలో పాటు నిజామాబాద్ లో పాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతుల సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నాడని అన్నారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ఇస్తూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మహిళా తల్లులను కోటీశ్వరులను చేయాలని సంకల్పంతో రాష్ట్రవ్యాప్తంగా 50 శాతం కొనుగోలు కేంద్రాలను వారికే కేటాయించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తూ రైతులకు నాణ్యమైన విద్యుత్ తో పాటు ఎరువులు, మేలైన విత్తనాలను ప్రభుత్వం తరపున అందిస్తున్నామన్నారు.రైతుల ప్రయోజనార్థం రైతులకు ఏకకాలంలో రూ.21వేల కోట్ల రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వమేనన్నారు.సన్న వడ్లు పండించే రైతులను ప్రోత్సహించేందుకు ప్రతి క్వింటాల్ కు అదనంగా రూ.500 ఇస్తున్నామన్నారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చూడాలని, సరిపడ టార్పాలిన్ కవర్లు, గన్నీ బ్యాగ్స్,ఇతర సామాగ్రి అందుబాటులో ఉంచాలన్నారు. వేసవికాలం నేపథ్యంలో ప్రజలకు తాగునీటికి ఇలాంటి ఇబ్బంది కలతకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. గ్రామాల్లో ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, బోరు బావులు ఏవైనా చెడిపోయి ఉంటే వాటిని వెంటనే బాగు చేయించాలని ఆదేశించారు. అనంతరం మండల కేంద్రంలో ఎన్ఎస్ యూఐ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్ గుప్తా పాక్స్ చైర్మన్ బండ నర్సయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రభాకర్ గొట్టె రుక్మిణి డైరెక్టర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ కింద డ్రైవర్ మృతి

**కోనరావుపేట: ఏప్రిల్.9(ప్రజా జ్యోతి):** ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కింద పడి ట్రాక్టర్ డ్రైవర్ మృతిచెందిన సంఘటన రాజన్నసిరిసిల్ల జిల్లా కోనరావుపేటమండలం ధర్మారం గ్రామంలో బుధవారంచోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం......గ్రామానికిచెందిన మల్యాల దేవయ్య(48)స్థానికంగా డ్రైవర్ గా పనిచేస్తూకుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో బుధవారంవరికోత మిషన్ కింద ట్రాక్టర్ తో వడ్ల ను కొనుగోలు కేంద్రానికి తరలిస్తున్నాడు.గ్రామంలోని ఒర్రైతు పొలం వద్ద మిషన్ వరి కోస్తుండగా దేవయ్య ట్రాక్టర్ ను ఆన్ లోనే ఉంచి కిందకు దిగాడు.ట్రాక్టర్ ఒక్కసారిగా ముందుకు పోతుండడంతో ట్రాక్టర్ నుఆపే క్రమంలో కాలు జారి ట్రాక్టర్ టైర్ కింద పడ్డాడు. దీంతో దేవయ్యతలకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన తోటి డ్రైవర్లు సిరిసిల్లఏరియా హాస్పటల్ కు తరలించారు. అక్కడి నుండి మెరుగైన వైద్యంకోసం కరీంనగర్ తరలించి చికిత్స అందిస్తుండగామృతిచెందాడు.మృతునికి భార్య దేవవ్వ, ఇద్దరు కూతుళ్ళుఉన్నారు.బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# నిఫా, దుర్గా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్




**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 09, (ప్రజాజ్యోతి):** సంవేదన టు అంతర్జాతీయ రక్తదాన మహోత్సవంలో భాగంగా నిఫా , దుర్గ యూత్ అసోసియేషన్ రేకుర్తి కరీంనగర్ వారి ఆధ్వర్యంలో బుధవారం రోజున కరీంనగర్ ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిలో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ ను చేపట్టారు. ఇట్టి కార్యక్రమానికి జిల్లా నిఫా అధ్యక్షులు గోల్లెతిరుపతి , ఫౌండర్ ప్రెసిడెంట్ దుర్గా యూత్ అసోసియేషన్ నిర్వహణలో జరిగిన ఈ మెగా బ్లడ్ డొనేషన్ ప్రోగ్రామ్ కి రాష్ట్ర నిఫా అధ్యక్షులు కన్నవేణి యాదవ్ రాజు ముఖ్య అతిథిగా హాజరై రక్తదానంలో పాల్గొన్న 40 మంది యువకులను ప్రశంసించి, వారికి ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదాన శిబిరాల వల్ల ఆపదలు ఉన్నటువంటి వ్యక్తులను ఆదుకోవడానికి ఎంతో దోహదపడతాయన్నారు. యువత తమ వంతు సామాజిక బాధ్యతగా ఈ రక్తదాన శిబిరంలో స్వయంగా పాల్గొనడం హర్షించదగ్గ విషయమన్నారు. నీఫా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గొల్లె తిరుపతి మాట్లాడుతూ నిస్వార్ధంతో ఎప్పుడైతే యువత ముందుకు వచ్చి ఈ సమాజాన్ని ఆదుకోవాలని ఆలోచన చేస్తుందో అప్పుడు సమాజంఎంతోబాగుపడుతుందన్నారు. సమాజానికి చేయతనివ్వడానికి యువత ఎప్పుడు ముందుండాలన్నారు. యువత సమాజానికి చేసే సేవ ఎప్పుడు వృధా కాదని , మంచి పనులు ఎప్పుడూ కూడా యువత చేయడానికి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే ఫ్రీడమ్ ఫైటర్స్ రాజ్ గురు, భగత్ సింగ్ ,సుఖదేవుల యొక్క ఆనాటి స్వాతంత్ర సంగ్రామ స్ఫూర్తిని త్యాగాలను యువత గుర్తుంచుకోవాలన్నారు.. నీఫా రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కరీంనగర్ ఒకటవ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ ఈ సందర్భంగా యువతకు ప్రేరణ కల్పించే అంశాలపైవిలువైనసందేశాన్ని తెలియజేశారు. ఇట్టి మెగా బ్లడ్ డొనేషన్ పాల్గొన్నక్యాంపులో పాల్గొన్న యువతకు ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ కన్వీనర్ వెంకటేశ్వరరావు ప్రభుత్వం తరపున అందించే సర్టిఫికెట్ ను ప్రధానం చేశారు. ఇట్టి ప్రోగ్రాంలో నిఫా, దుర్గ యూత్ అసోసియేషన్ అసోసియేషన్ ప్రతినిధులు గోల్లే రాజశేఖర్, గొల్లె అరుణ్, దుర్గా యూత్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గడల వెంకటేష్, ప్రధాన కార్యదర్శి దుర్గం శేఖర్,గోల్లె ప్రవీణ్ ,దుర్గం శ్యామ్ బందారి వంశీ ,ఎం కుమార్ ఐలయ్య, యూత్ సభ్యులు, ఎన్నెసీ వాలంటీర్లు పాల్గొన్నారు.

# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం: బిజెపి



**చొప్పదండి ,ఏప్రిల్ 9 ( ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చినహామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని కరీంనగర్ పార్లమెంట్ బిజెపి కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు అన్నారు.భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏప్రిల్ 12 వరకు నిర్వహించబోయే అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండల శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో క్రియాశీల సభ్యుల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథి వచ్చిన ప్రవీణ్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ ఏ విధంగా ముందుకు వెళ్లాలి అనే అంశాలపై కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు.1984 ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ రెండు సీట్ల నుండి 2024 లో 300 సీట్ల వరకు ఏ విధంగా ఎదిగింది, ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా ఎలా అవతరించింది అనే దానిపై కార్యకర్తలకు వివరించారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి సింగిరెడ్డి, భూమిరెడ్డి, గంటల రమణారెడ్డి, మొగిలి సారయ్య ,సుదర్శన్ రెడ్డి, కిట్టు గౌడు, నరసింహారెడ్డి, డి సంపత్ ,ఎడ్ల సురేష్, పాలోజి వెంకటరమణ, విలాసాగరం అంజయ్య, బద్దనపల్లి రాజేందర్, పెద్ది వీరేశం, చందు, కనకం శ్రీనివాస్, జక్కుల శంకర్ ,కొమ్ము రమేష్, విటల్, జక్కుల అంజయ్య, కుక్కల అంజయ్య, చాతర్ల శ్రీనివాస్, సాదుల రమేష్ ,దయ్యాల శేఖర్ ,యముండ్ల రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# గణిత ఒలంపియాడ్ లో విద్యార్థికి బ్రాంజ్ మెడల్



**చొప్పదండి ,ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి):** స్థానిక బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి దీకొండ శ్రీరుతిక్ గణిత ఒలంపియాడ్ లో బ్రాంజ్ మెడల్ సాధించాడు.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి మాట్లాడుతూ ఆల్ఫోర్స్ విద్యాసంస్థల సహకారంతో ఇచ్చిన శిక్షణను సద్వినియోగం చేసుకొని దీకొండ శ్రీరుతిక్ గణిత ఒలంపియాడ్ లో బ్రాంజ్ మెడల్ సాధించడం జరిగిందని తెలిపారు.సరైన శిక్షణతో పాటు విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతో చదివితే దేనినైనా సాధించవచ్చునని అందుకు ఉదాహరణ శ్రీరుతుక్ అని అన్నారు .శ్రీరుతిక్ చురుకైన, క్రమశిక్షణ కలిగిన విద్యార్థి అని, భవిష్యత్తులో ఐఐటీలో సీటు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని కోరారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, పుష్పలత, సత్యనారాయణ, శారద, సుధారాణి, షరీఫ్, సమత, లక్ష్మి, వేణు, ఫర్జానా తదితరులు దీకొండ శ్రీరుతిక్ ను అభినందించారు.

# యాదవ సంఘం అధ్యక్షుడు తండ్రి ప్రథమ వర్ధంతి



**రామగిరి, ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి) :** కమాన్పూర్ మండల యాదవ సంఘం అధ్యక్షుడు, సెంటినరీ కాలనీ వాణి సెకండరీ పాఠశాల పిఈటి బుద్దుల తిరుపతి యాదవ్, సింగరేణి ఉద్యోగి పరశురాములు యాదవ్, లెక్చరర్ బుద్దుల రవి యాదవ్ తండ్రి ఐలయ్య ప్రథమ వర్ధంతి జూలపల్లి గ్రామంలో నిర్వహించారు. పలువురు నాయకులు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సూదుల ఐలయ్య, పివీరావు, తన్నీరు ప్రదీప్, వినోద్ నాయక్, లైన్ మెన్ కలవేన ఓదెలు, తదితరులు పాల్గొన్నారు.

# రామాలయంలో రామన్న పూజలు



**కొనరావుపేట:ఏప్రిల్.9:**మండలంలోని మల్కాపేట సీతారామ ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలలో పాల్గొన్న సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ **రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ మంత్రివర్యులు, ప్రస్తుత ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు గారు** బుధవారం కోనరావుపేట మండలంలోని **మల్కాపేట నీతారామచంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు** ఎంతో ప్రతిష్టాత్మకంగా శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా మల్కాపేట వాస్తవ్యులు శ్రీ చల్మెడ ఆనందరావు గారు, వారి కుటుంబ సభ్యులు సమక్షంలో ప్రతిష్టించబడిన శ్రీ సీతారామచంద్ర హనుమ సమేత రామాలయంలో ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా జరుగుతున్న బ్రహ్మోత్సవాల వేడుకలలో **కేటీఆర్, బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావులు.** ఈ కార్యక్రమంలో మాజీ జిల్లాపరిషత్ చైర్మన్ అరుణ తెరాస మండల సెస్ వైస్ చైర్మన్ తిరుపతి అధ్యక్షులు దేవయ్య,ఏనుగు మనోహర్రెడ్డి బండ నర్సయ్యా మాజీ ఎంపీపీ చంద్రయ్యా తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు షీ టీం ప్రత్యేక చర్యలు

## పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం



**కరీంనగర్ క్రైం,ఏప్రిల్ 09,ప్రజాజ్యోతి:**మహిళలు,బాలికల భద్రతకు కరీంనగర్ కమిషనరేట్ లోని షీ టీం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.విద్యా సంస్థలు,మహిళలు పనిచేసే ప్రదేశాల్లో విస్తృతంగా అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నదని తెలిపారు.గడిచిన నెల రోజుల్లో మహిళలను వేధిస్తున్న వారిపై 08 క్రిమినల్ కేసు నమోదు అయినవని,15 మంది పోకిరీలకు కుటుంబ సభ్యుల ముందు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు,65 హాట్స్పాట్ నిఘాపుంచాగా ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద 16 మంది పోకిరిలను రెడ్ హాండెడ్ గా పట్టుకొని కుటుంబ సభ్యుల ముందు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఒంటరిగా ప్రయాణిస్తున్న వారు టి సేఫ్ ఆప్వినయోగించుకోవాలని,మీ ప్రయాణంలో భరోసా ఇస్తుంది అని తెలిపారు.విద్యార్థినులు,మహిళలు వేధింపులకు గురైతే వెంటనే షీ టీం 8712670759 నెంబర్ కు లేదా డయల్ 100కు లేదా పోలీసులకు ధైర్యంగా ఫిర్యాదు చేయవచ్చుని కమిషనర్ తెలిపారు.ప్రధానంగా మహిళలు అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని,వ్యక్తిగత సమాచారాన్ని వారితో పంచుకోవద్దని సూచించారు.మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించే వారికి కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు.

# వర్క్ సైట్ విద్యార్థులకు బ్యాగ్స్ అందజేత



**చొప్పదండి ,ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి):**
చొప్పదండి మండలం గుమ్లాపూర్ లో 40 మంది వర్క్ సైట్ పాఠశాల విద్యార్థులకు బుధవారం బ్యాగులు పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ పమేలసత్పత్తి ఆదేశాల మేరకు విద్యార్థులకు డ్రాయింగ్ బుక్ లు, స్కెచ్ లు, సన్న బియ్యంతో భోజనాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఎంఈఓ శ్రీనివాస్ తెలిపారు. ఈ పాఠశాలలకు వస్తున్న విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం లో బోధన చేయడం జరుగుతుందని అన్నారు. ఇటుక బట్టీల యజమానుల సహాయ సహకారాలతో స్పోర్ట్స్ యూనిఫామ్లు ఒకొక విద్యార్థికి ఒక కిట్టు అందజేస్తారని తెలిపారు.

# మండల విత్తనాలు ,ఎరువుల డీలర్ల సమావేశం



**చొప్పదండి ,ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి):**
రానున్న వానాకాలం దృష్ట్యా చొప్పదండి మండల ఎరువుల ,విత్తనాల ,పురుగుమందుల డీలర్ల సమావేశం బుధవారం నిర్వహించారు. జిల్లా వ్యవసాయ అధికారి జె.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ డీలర్ లు విత్తనాలు, ఎరువులు , పురుగు మందుల రిజిస్టర్లు అప్డేట్ చేసుకోవాలన్నారు. నాణ్యమైన విత్తనాలు, పురుగు మందులు అమ్మాలని, ఎరువులు ఈపోస్ ద్వారా విక్రయించాలని తెలిపారు. గడువు ముగిసిన స్టాక్ ఉండకుండా చూసుకోవాలని, లైసెన్స్ లు రెన్యువల్ చేయించుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎ డి ఎ గంగాధరన్, ప్రియదర్శిని, మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి క్రియాశీల సభ్యుల సమావేశం



**చొప్పదండి, ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి):**
చొప్పదండి పట్టణ కేంద్రములోని భారతీయ జనతా పార్టీ పట్టణ కార్యాలయంలో బిజెపి పట్టణ అద్యక్షులు చిల్ల శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో క్రియాశీల సభ్యులతో పట్టణ ముఖ్య నాయకులతో స్థాపన దివాస్ కార్యక్రమ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వాసాల రమేశ్ పాల్గొని సమావేశములో మాట్లడుతూ భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ నాయకత్వం స్థాపన దివాస్ కార్యక్రమం ఈనెల 12 వరకు కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ప్రతి బూత్, వార్డు కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు. పట్టణ కమిటీ లు బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారయణ, బి జె వై ఎం కార్యదర్శి గుర్రం సమరసింహా రెడ్డి, పట్టణ నాయకులు జిట్ట కుమార్, వడ్లూరి సుధాకర్, చల్ల అనుష్, స్వర్గం కళ్యాణ్,గంగారాం, అర్థవెల్లి శ్రీను,సంతోష్, ఆదిత్య, చందు,ప్రశాంత్, మధు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఎల్పీ గనిలో కార్మికుడు గాయాలపాలు

**- సర్ఫేస్ లో చేయాల్సిన పనిని గనీలో చేయించడం వల్లే చోటు చేసుకున్న ప్రమాదం**

**- కార్మికుని మోకాళ్ళలోకి దూసుకెళ్లిన కొణికల్ వాచర్**

**రామగిరి, ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి) :**
సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్)లోని ఆండ్రియాలా లాంగ్‌వాల్ ప్రాజెక్ట్ (ఏఎల్పీ) గనిలో బుధవారం మరో ప్రమాదం చోటుచేసుకుంది. గని లోపల కొలిమి వద్ద పనిచేస్తున్న మద్ది బీరయ్య అనే సర్ఫేస్ (బ్లాక్ స్మిత్) కార్మికుడు కొణికల్ వాచర్స్ అబ్లాంగ్ చేస్తుండగా, వాచెస్ విరిగి బలంగా మోకాళ్ళలోకి చొచ్చుకపోయి కాలికి తీవ్ర గాయం అయింది. దీంతో ఆర్జీ-3 ఏరియా డిస్పెన్సరీలో ప్రథమ చికిత్స అనంతరం ఆర్జీ-1 ఏరియా ఆసుపత్రికీ మెరుగైన మద్యం కొరకు తరలించారు. కార్మికుల అభిప్రాయం ప్రకారం, గని మేనేజర్ సర్ఫేస్‌లో చేయాల్సిన పనిని గనిలో చేయించడమే ఈ ప్రమాదనికి కారణమని ఆరోపిస్తున్నారు. ఈ పని చేయకపోతే నీకు మాస్టర్ సైతం ఇవ్వడం కుదరదని బెదిరింపులకు గురి చేసి సర్ఫేస్ లో ముందస్తుగా చేయాల్సిన పనిని గనిలో నేరుగా చేయించడంతోనే బీరయ్య ప్రమాదానికి గురయ్యాడని కార్మికులు అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ విధమైన బెదిరింపు దోరణితో ఉత్పత్తి, ఉత్పాదకత, మరే ఇతర కారణాల దృష్ట్యా రక్షణ సూత్రాలు దాటి పని చేయించడం వల్లనే తరుచు ఏఎల్పీ గని లో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వారు



ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా సింగరేణి సంస్థ లో గనుల మేనేజర్ నిర్లక్ష్యంతో ప్రమాదాలు జరిగిన సందర్భాలు ఉన్నాయి. 2021 నవంబర్లో శ్రీరాంపూర్ డివిజన్ లో జరిగిన ప్రమాదంలో నలుగురు కార్మికుల మరణించగా ప్రాథమిక దర్యాప్తులో డిప్యూటీ మేనేజర్ తో సహా ఇద్దరు సూపర్వైజర్లు బాధ్యత వహించాల్సి వచ్చింది. అదనంగా ఆగని మేనేజర్ పై చార్జిషీట్ దాకలైంది. నిర్లక్ష్యపు పనితనంతో జరుగుతున్న చిన్న చిన్న తప్పులే పెద్ద ప్రమాదాలు చోటు చేసుకోవడానికి ఆస్కారం ఇస్తున్నందున ప్రమదారాలను నివారించడానికి సింగరేణి యాజమాన్యం కట్టదిట్టమైన క్రమశిక్షణ, బాధ్యతాయుత నిబంధనలను కఠినతరం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని కార్మిక వర్గాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**-ఐఎఫ్ టియు కార్మిక సంఘాల నాయకులకు పిలుపు**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి):**
ఏప్రిల్ 9: దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఐఎఫ్టియు నాయకులు కార్మిక సంఘాల నాయకుల పిలుపునిచ్చారు. బుధవారం మంథనిలోని ఆర్కే ఫ్లెక్సీ ప్రింటింగ్ హాలులో కార్మిక సంఘాల నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం మీద పెద్దయెత్తున దాడిని పెంచారని స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తితో సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాసీ కార్మికులకు ఉరితాలుగా మారిన నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మిక వర్గం పైన ముప్పేట దాడి చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20న కార్మిక వర్గం సమ్మె సైరన్ మోగించనున్నాయని మంథని నియోజకవర్గ నలుమూలల నుండి కార్మిక వర్గం పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షుడు కే విశ్వనాధ్, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కడారి సునీల్, సిఐటియు జిల్లా అధ్యక్షుడు వేల్పుల కుమారస్వామి, ఐఎన్టియుసి నాయకులు ఉడుత శంకర్, యాదవ్,మల్లారెడ్డి, టియుసిఐ నాయకులు గూడూరి వైకుంఠం,కుమ్మరి ఆనందం, సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్, నాయకులు రాపల్లి రాజు, చిప్పకుర్తి చందు, సింగారపు గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ ఏసీపీ కి కృతజ్ఞతలు

**-ఆలయ కమిటీ చైర్మెన్ ఇంగిలే రామారావు**

**ఇల్లందకుంట,ఏప్రిల్09( ప్రజాజ్యోతి):**
హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ కి హుజురాబాద్ ఏసీపీ కార్యాలయంలో ఇల్లందకుంట ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానం చేశారు. రామారావు మాట్లాడుతూ.. ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసిన శ్రీనివాస్ జీ దేవాలయం ఫోటో మెమోంటో అందించి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట ఆలయ ధర్మకర్తలు గోడిషాల పరమేష్, గోలి కిరణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి సలీం తదితరులు పాల్గొన్నారు.



# చలి వేంద్రం ప్రారంభించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ -09:**
వేసవి కాలంలో ప్రయాణికులకు , కలెక్టరేట్ కు వచ్చే సందర్శకులకు ఇబ్బందులు కలగకుండా బస్ స్టాప్ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలోని బస్ స్టాప్ వద్ద ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రారంభించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ మీదుగా ప్రయాణించే ప్రయాణికులకు వేసవి కాలంలో చలివేంద్రం ఉపయోగ పడుతుందని, చలి వేంద్రంలో ప్లాస్టిక్ గ్లాసులు



వినియోగించవద్దని, చల్లని నీరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.